రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

సహకార సంఘం కార్యాలయంలో రైతులకుడీఏపీ,యూరియ ఎరువులను పంపిణీ చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి

- జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి
- అన్నదాతలకు ఎరువుల పంపిణీ

వాంకిడి, జూలై 3 : రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి అన్నారు. మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి రైతులకు డీఏపీ, యూరియ బస్తాలను సోమవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్కెట్ కంటే తక్కువ ధరకే వ్యవసాయ సహకార సంఘం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎరువులను అందిస్తున్నదని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విత్తనాలు, ఎరువులు కోసం ఎలాంటి ఇబ్బందులేకుండా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అజయ్ కుమార్, సింగిల్ విండో చైర్మన్ పెంటు, వైస్ చైర్మన్ నేపాజీ, సర్పంచ్ బండే తుకారాం, ఏవో మిలింద్ కుమార్, ఎం అశోక్ డీపీఎంసీ సభ్యుడు బీఎస్ఐ జిల్లా అధ్యక్షుడు, ఖమానా గ్రామ మాజీ ఎంపీటీసీ దేవినేని గొల్ల, టీఆర్ఎస్ నాయకుడు ముండే దీపక్, వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్లు తదితరులు ఉన్నారు.

నెరవేరిన పోడు రైతుల కల

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవరావ్
- ఆదివాసీ గిరిజనులకు పట్టాల ప ంపిణీ

సిర్పూర్(యూ) : రైతులకు పట్టాలు అందజేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ , ఎంపీపీ, జడ్పీటీసీ

సిర్పూర్(యూ) జూలై 3 : పోడు పట్టాల పంపిణీతో ఆదివాసుల ఏళ్ల కల నెరవేరిందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవరావ్ అన్నారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ తొడసం భాగ్యలక్ష్మి, జడ్పీటీసీ కోవ అరుణతో కలిసి లబ్ధిదారులకు పోడు పట్టాలను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో మొత్తం 1333 మందికి పోడు భూముల పట్టాలు వచ్చాయని ఇప్పటివరకు 320 రైతులకు పట్టాలు అందించామన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావ్, సింగిల్ విండో చైర్మన్ కేంద్రే శివాజీ, వైస్ ఎంపీపీ ఆత్రం ప్రకాశ్, ఎంపీడీవో మధూకర్, సర్పంచ్‌లు మెస్రం భూపతి, ఆత్రం వీణాబాయి, ఆత్రం పద్మాబాయి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తొడసం ధర్మారావ్ తదితరులు ఉన్నారు.

రైతుల సంక్షేమానికి పెద్దపీట

రెబ్బెన, జూలై 3 : రైతుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని రెబ్బెన ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, జడ్పీటీసీ వేముర్ల సంతోష్ అన్నారు. మండలకేంద్రంలోని రైతువేదికలో 14 గ్రామ పంచాయతీల్లో పోడు వ్యవసాయం చేస్తున్న వారికి మంజూరైన 796 పట్టాపాసు పుస్తకాలను అందుబాటులో ఉన్న వారికి సోమవారం అందించారు. కైర్‌గాం గ్రామ పంచాయతీకి ఒకటి, వంకులం 42, తుంగెడ 28, రాజారాం 7, ఇందిరానగర్ 5, గంగాపూర్ 2, నంబాల 13, గోలేటి 94, కైర్‌గూడ 225, రోళ్లపహాడ్ 54, రెబ్బెన 63, పులికుంట 129, కొండపల్లి 73, ధర్మారం గ్రామానికి చెందిన 60 మంది లబ్ధిదారులకు పట్టాపాసు పుస్తకాలు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పరికిపండ్ల శ్రీనివాస్, ఏపీఎం రాజ్‌కుమార్, రెబ్బెన వైస్ ఎంపీపీ గజ్జల సత్యనారాయణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రంగు మహేశ్‌గౌడ్, రైతుబంధు సమితి జిల్లా సభ్యురాలు కుందారపు శంకరమ్మ, కోఆప్షన్‌మెంబర్ జొరొద్దీన్, ఎంపీటీసీలు పెసరి మధునయ్య, సంగం శ్రీనివాస్, సర్పంచ్‌లు చెన్న సోమశేఖర్, బుర్స పోశమల్లు, బొమ్మినేని అహల్యాదేవి, పోటు సుమలత, వడ్డె శాంత, ఉపసర్పంచ్ మడ్డి శ్రీనివాసగౌడ్, కొడిపె వెంకటేశ్, నాయకులు జుమ్మిడి ఆనందరావు, మోడెం సుదర్శన్‌గౌడ్, బొమ్మినేని శ్రీధర్, పందిర్ల మధునయ్య, దుర్గం తిరుపతి, వడ్డె పోచం ఉన్నారు.

రెబ్బెన : పోడు భూముల పట్టాలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి

ఆసిఫాబాద్ టౌన్ : దరఖాస్తును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాజేశం

ఆసిఫాబాద్ టౌన్ : ఫిర్యాదులను పరిశీలిస్తున్న ఎస్పీ సురేశ్ కుమార్

- అదనపు కలెక్టర్ రాజేశం
- ప్రజావాణిలో అర్జీల స స్వీకరణ

ఆసిఫాబాద్ టౌన్, జూలై 3 : సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ రాజేశం అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు భూ సమస్యలు, పెన్షన్, ఉపాధి, ఇండ్ల స్థలాలు, ఉపాధి తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఒకసారి వచ్చిన దరఖాస్తు తిరిగి మళ్లీ రాకుండా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదులపై తక్షణమే స్పందన

ఆసిఫాబాద్ టౌన్, జూలై 3 : ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తున్నామని ఎస్పీ సురేశ్ అన్నారు. జిల్లాకేంద్రంలోని తన కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల విభాగాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు.

దుస్తుల పంపిణీ

పారిశుధ్య కార్మికులకు దుస్తులు అందిస్తున్న అర్చకుడు దేవర వినోద్

రెబ్బెన, జూలై 3: ఇందిరానగర్ మహంకాళి ఆలయ ఆవరణలో దేవర వినోద్ యువసేన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయ అధ్యక్షుడు మోడెం తిరుపతి, అర్చకుడు దేవర వినోద్ పారిశుధ్య కార్మికులకు సోమవారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు శుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికులను సన్మానించడం ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు.

లయన్స్ క్లబ్ కార్యవర్గం

నూతన లయన్స్‌క్లబ్ కార్యవర్గం తో లయన్ నారాయణరెడ్డి

రెబ్బెన, జూలై 3 : మండలంలోని గోలేటి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ గోలేటి స్పోర్ట్స్ 2023-2024 నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నట్లు ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్, ఐపీడీజీ, డిస్ట్రిక్ 320 జీ లయన్ రిక్కల నారాయణరెడ్డి తెలిపారు. అధ్యక్షుడిగా రిక్కల వెంకటరామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా అన్నం రమేశ్, కోశాధికారిగా మారిన చందర్, క్లబ్ మెంబర్‌షిప్ చైర్మన్‌గా వంగ మహేందర్‌రెడ్డి, మార్కెటింగ్ చైర్మన్‌గా భాస్కర్, క్లబ్ అడ్మినిస్ట్రేటర్‌గా రిక్కల శ్రీనివాసరెడ్డి, మొదటి ఉపాధ్యక్షుడిగా బంగారు రాజన్న, రెండో ఉపాధ్యక్షుడిగా రిక్కల గోపాల్, జాయింట్ కార్యదర్శిగా పిండి సదానందం, ఎల్‌సీఐఎఫ్ కోఆర్డినేటర్‌గా సుప్రీంరాజ్, క్లబ్ సర్వీస్ చైర్మన్‌గా ఉప్పులేటి శంకర్, క్లబ్ మ్యాగజిన్ చైర్‌పర్సన్‌గా రిక్కల స్వప్న, ఉమెన్స్ కోఆర్డినేటర్‌గా వంగ శోభారాణి, క్లబ్ డైరెక్టర్లుగా మృదుల పారిపూడి, రిక్కల కవిత ఎన్నుకొని వారితో ప్రమాణా స్వీకారం చేయించారు.

ట్రిపుల్ ఐటీకి ఎంపిక

ఆసిఫాబాద్ టౌన్, జూలై 3 : జిల్లాకేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థిని అదీబా తెహ్రీమ్ బాసర ట్రిపుల్‌ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఖలీల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతిలో 9.8 జీపీఏ సాధించిన తెహ్రీమ్ ట్రిపుల్ ఐటీకి ఎంపిక కావడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు, యాజమాన్య కమిటీ చైర్మన్ ప్రేమ్ కుమార్ విద్యార్థినిని అభినందించారు.

నేడు పోడు పట్టాల పంపిణీ

కౌటాల, జూలై 3 : మండలకేంద్రంలోని రైతువేదికలో మంగళవారం ఉదయం 10 గంటలకు జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు ఆధ్వర్యంలో పోడు పట్టాలను పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో అబ్దుల్ నస్రుల్లాఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన రైతులు కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు జిరాక్స్‌లతో రావాలని ఆయన సూచించారు.

గ్రామ పంచాయితి కార్యాలయం, గడ్‌పూర్
మం॥ హాజీపూర్, జిల్లా: మంచిర్యాల

జి.పి.జి. నెం. 08 — **బహిరంగ వేలం ప్రకటన** — తేది: 03-07-2023

ఇందుమూలముగా సమస్త గ్రామ పంచాయతీ గడ్‌పూర్ ప్రజలు మరియు చుట్టు ప్రక్కల గ్రామాల మరియు పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా! గడ్‌పూర్ గ్రామ పరిధిలోని ప్రతి సంవత్సరం జరిగే దుర్గాదేవి యం.సి.సి క్వారీ జాతర ఈ సంవత్సరము తేది: 09-07-2023 ఆదివారం రోజున దేవాలయ ప్రాంగణములో జరుగును. కావున వివిధ దుకాణముల లైసెన్స్ మరియు వాహనముల నిలుపుదలకు (వెహికిల్ స్టాండ్) నిర్వహణ కొరకు గ్రామ పంచాయతి బహిరంగ వేలం తేది: 05-07-2023 బుధవారం రోజున ఉదయం 11:00 గం.లకు గ్రామపంచాయితీ కార్యాలయం గడ్‌పూర్‌లో నిర్వహించబడును.

ఆసక్తి ఉన్నవారు వేలంలో పాల్గొనవచ్చును. తేది. 05-07-2023 బుధవారం రోజున వేలమునకు ఒక గంట ముందుగా విచ్చేసి నియమ నిబంధనలు తెలుసుకోగలరు. మరియు ధరావత్తు రూ॥ 3,000/- (అక్షరాల మూడు వేల రూపాయలు) వేలమునకు ఒక గంట ముందుగా చెల్లించాలి. వేలం పంచాయతీ నిబంధనల ప్రకారం నిర్వహించబడును.

సం/- **పంచాయితి కార్యదర్శి** గ్రామపంచాయితి, గడ్‌పూర్

సం/- **సర్పంచ్** గ్రామపంచాయితి, గడ్‌పూర్